విషయము నెం: 215 రి.నెం.1363/92/జి4

విషయము:- భూ అధిగ్రహణం - ఉడా - పరదేశిపాలెం గ్రామం సర్వే నెం.137, 138, 141 మరియు 145/పి లేఅవుట్ ఆమోదము కొరకు శ్రీ డేనియల్ స్టాన్లీ పెట్టుకొన్న ధరఖాస్తు - భూ అధిగ్రహణ మినహాయింపు గురించి.

oooo

పరదేశిపాలెం గ్రామంలో సర్వే నెం.137, 138, 141 మరియు 145/పి విస్తీర్ణం ఎ.24.00 లేఅవుట్ ఆమోదము కొరకు శ్రీ డేనియల్ స్టాన్లీ వారు ధరఖాస్తు పెట్టుకొనిరి.

పరదేశిపాలెం గ్రామం యొక్క భూ అధిగ్రహణ ప్రతిపాదనలు ఈ విధముగా ఉన్నది. పరదేశిపాలెం గ్రామంలో విస్తీర్ణం ఎ.1188.58 భూ అదిగ్రహణం చేయుటకు ఉడా తీర్మానం నెం.44, తేదీ.24-4-83 లో తీర్మానించడమైనది. కాని ఉడా తీర్మానం నెం.316, తేదీ.26-9-84లో ఈ గ్రామమును భూ అదిగ్రహణం నుండి మినహాయించుటచే భూ అధిగ్రహణ అధికారి వారు పంపిన భూ అధిగ్రహణ ప్రతిపాదనలు తదుపరి చర్య తీసుకొనకుండా వెనుకకు పంపిరి. కాని ప్రభుత్వం వారు జి.ఓ.ఎమ్.ఎస్.నెం.34, తేదీ.24-1-87 లో భూ అధిగ్రహణ మినహాయింపు ప్రతిపాదనలు ఆమోదమును నిరాకరించిరి. ఈ లోగా ఉడా తీర్మానం నెం.756, తేదీ.8-12-85లో పరదేశిపాలెం గ్రామంలోని భూములను మూడవ ఫేజ్‌లో భూ అధిగ్రహణ చేయుటకు తీర్మానించడమైనది. కాని భూ అధిగ్రహణం ఇంకా చేపట్టలేదు.

పరదేశిపాలెం గ్రామంలో ప్రక్కన ఉన్న భూములకు భూ అదిగ్రహణం నుండి మినహాయించి ఈ దిగువ నుదహరించిన లే అవుట్లు ఇదివరలో ఆమోదించడమైనది.

| | సర్వే నెం. | విస్తీర్ణము ఎ. సెం. |
|---|---|---|
| 1. జె.కె. లేఅవుటు. | 68, 71పి. | 23.59 |
| 2. లౌడు నగరు. | 177 | 10.90 |
| 3. పి.వి.జి. రమణ మరియు ఇతరులు. | 110, 90, 113పి | 10.44 |
| 4. వి.వి. సత్యనారాయణరాజు మరియు ఇతరులు | 111పి, 112పి, 113పి. | 9.77 |

:: 2 ::

పరదేశిపాలెం గ్రామం మధురవాడ గ్రామము తరువాత ఉన్నది. అందుచే ఈ గ్రామమును గృహ నివాసములు కొరకు అభివృద్ధి పరచుటకు ఇంకా చాలా టైము పట్టును.

పై నుదహరించిన కారణములచే పరదేశిపాలెం గ్రామంలో సర్వే నెం.137,138,141 మరియు 145/పి విస్తీర్ణం య.24.00 లను భూ అధిగ్రహణం నుండి మినహాయించి లేఅవుట్‌ను ఆమోదించవలసినదిగా నగరాభివృద్ధి సంస్థ బోర్డు వారిని కోరడమైనది.

215 పరదేశిపాలెం గ్రామములోని సర్వే నెం.137,138,141 మరియు 145పి లో గల 24 ఎకరముల భూమిని ఉడా భూ అధిగ్రహణము నుండి మినహాయించుటకు తీర్మానించడమైనది.

(signature)